13609

శ్రీరస్తు.

కట్టా అచ్చయ్య కవి ప్రణీతంబైన

శ్రీ చౌడేశ్వరీ శతకము

ఇయ్యది

వేటపాలెపురవాసులును

దేవాంగవంశోద్భవులును, పర్వతమహాఋషిగోత్రులును అగు

సజ్జా గురవయ్యగారి కొమారుఁడు

రమణయ్యగారియొక్కయు,

అగస్త్యమహాఋషిగోత్ర పవిత్రులగు

పసుమర్తి శరభయ్యగారి కొమారుఁడు

సుబ్బయ్యగారియొక్కయు

ద్రవ్యసహాయముచే

బెజవాడ వాణీముద్రాక్షరశాలయందు

బి. కే. స్వామిచే

ముద్రింపబడియె.

కాపీరైటు] 1919. [వెల 0-4-0.

1708 / 1920
17 JAN 1920
648 / 9988

శ్రీరస్తు.

కట్టా అచ్చయ్య కవి ప్రణీతంబైన

శ్రీ చౌడేశ్వరీశతకము

ఇత్యాది

వేటపాలెపురవాసులును

దేవాంగవంశోద్భవులును, పర్వతమహాఋషిగోత్రులును అగు

సజ్జా గురవయ్యగారి కొమారుఁడు

రమణయ్యగారియొక్కయు,

అగస్త్యమహాఋషిగోత్ర పవిత్రులగు

పసుమర్తి శరభయ్యగారి కొమారుఁడు

సుబ్బయ్యగారియొక్కయు

ద్రవ్యసహాయముచే

బెజవాడ వాణీముద్రాక్షరశాలయందు

బి. కే. స్వామి చే

ముద్రింపబడియె.

కాపీరైటు] 1919. [వెల 0-4-0.

క॥ శ్రీమృగయాపుర నిలయుఁడు
కామితఫలదుండు నతులఁగైకొని శుభముల్
ప్రేమను సజ్జారమణయ
నామునికిడి బ్రోచు ప్రమథనాథుండెపుడున్ ॥

ఆ॥ వె॥ శ్రీకరుండు వినుతశీలుండు దేవాంగు
నరసింగావ చౌడమాంబ యగుచు
బరగినట్టి గౌరి, పసుమర్తి సుబ్బయ్య
గారినెపుడు బ్రోచుగాత కృపను॥

శా॥ దేవాంగాన్వయజుండు, పర్వతమహాదేవర్షిగోత్రుండు, స
జ్జావంశీయుఁడు, గుర్వయాఖ్యునితనూజాతుండు, చౌడేశ్వరీ
సేవాసక్తమనోంబుజుండు, ఘనుఁడున్, శిష్టానుకూలుండు, స
ద్భావుండౌరమణయ్యనాముఁడు, మహోదారుండు చర్చింపగన్

మ॥ ఆతనిమేనమామయగు నాపసుమర్తిమహాన్వయుండు, వి
ఖ్యాతయశుండు, ధార్మికుఁడగస్త్యమహామునిగోత్రుఁడూర్జితా
ర్థాతిశయుండు, శ్రీశరభయార్యతనూజుఁడు సుబ్బయాఖ్యునిన్
ప్రీతియుతుండటంచు ధరణిన్గొనియాడగవచ్చు నెంతయున్ ॥

గీ॥ వీరలిద్దరును బరోపకారబుద్ధి
గాంచి చౌడేశ్వరీశతకంబు ముద్ర
ణంబు సేయింప నెంచి ధనమ్మొసగిరి
ఎలమి వీరల భగవంతుఁడేలు గాత ॥

శ్రీ

గురుభ్యోన్నమః.

క॥ శ్రీ రహిమించ భజించెద
సారగుణాకరుల వినుత సారసభవుల౯
సూరిజనాధారుల, సువి
చారుల శ్రీరామలింగ చౌడేశ్వరుల౯॥

షట్పాది సీ॥ పృథివిఁ గృష్ణయునుఁ, గావేరియనునదుల
మధ్యను గుంటూరు మండలమున
పరముశై వెలయు దేవబ్రాహ్మణుల చేత
దీపివహించు పందిళ్ళపల్లి
యనుపురం బదినాకు జననభూమి, మదీయ
విద్యాగురువులు సద్విమలయశులు
సూరులు *వేంకటసుబ్రాయ §సుబ్రాయ
‡శంభులింగాదులు చారుమతులు
సరవి కట్టావంశ సంభవుండను, హరి
తస గోత్రుడను, గుణోదారుఁడైన

* వేంకటసుబ్రాయ = కనుపర్తి వేంకటసుబ్బారాయ పంతులుగారు.

§ సుబ్రాయ = యక్కల సుబ్బారాయడు నాయడుగారు.

‡ శంభులింగాదులు = నాయని శంభులింగం నాయుడుగారు మొదలగువారు

అచ్చయ్యపౌత్రుండ, యల్లమందయపుత్ర
కుండ అచ్చయసమాఖ్యుండ హితుడ

గీ॥ వసుధ దేవాంగమనువు మద్వంశకర్త
నెంచి శ్రీరామలింగ చౌడేశ్వరీ ప్ర
సాద లబ్ధ కవిత్వాతిశయ వినోద
కలితచిత్తుడనై కృతి సలుపువాడ॥

మ॥ అతికారుణ్యపరీతమానసుడు బ్రహ్మజ్ఞానియై గార్గిక
వ్రతనిష్ఠాపరుడున్ గుణాఢ్యుడలయారాసన్వయాంభోధికిన్
సితభానుండరుణాచలార్యసుతుడౌ శ్రీనీలకంఠార్యుడీ
కృతికిష్టుండయియుంట భాగ్యముని నేనెంతున్ ఒగిన్

సీ॥ శ్రీజగదానందశీలుడై శివుఫాల
నేత్రాగ్నిదోచిన నిత్యుడెవడు
ప్రార్థితుండై సురవర్గంబునకు వస్త్ర
సూత్రాదులిచ్చిన సుగుణుడెవడు
అలపుష్పదంతాది యనతారములదాల్చి
గ్రంథముల్ జేసిన ఘనుడెవండు
శ్రీ వామదేవుని జిత్తంబునందుంచి
వదలక భజియించు భక్తుడెవడు

గీ॥ జనని! చౌడేశ్వరీ! మహాశక్తి! కాళి!
యంచు సేవించి మించిన యనఘుడెవడు
అట్టి దేవాంగమనువు నాయాత్మయందు
నిలిచి ధర్మార్థములనెల్ల దెలుపుగాక॥

శ్రీ

చౌడేశ్వరీ శతకము

శా॥ శ్రీకాత్యాయని! మోక్షదాయిని! సువాసీరాదిసర్వామరా
నీకస్తుత్యమహాత్మ్యరూపిణి! మృడానీ! చండికా! దేవి! దు
ర్గా! కాళీ! గుణపాళి! వైష్ణవి! యపర్ణా! పార్వతీ! శక్తి! ఆ
ర్యా! కౌమారి! శివా! భవాని! నిను నేప్రార్థింతు చౌడేశ్వరీ॥

శా॥ వందే విష్ణుసహోదరీ! జయకరీ! బ్రహ్మాండభాండోదరీ
వందే సారకృపావలంబనకరీ! వాగర్థశోభంకరీ!
వందే క్రూరనిశాటభీషణకరీ! భర్గప్రియా! శాంకరీ!
వందే భక్తవశంకరీ! యనుచు నిన్ప్రార్థింతు చౌడేశ్వరీ॥

మ॥ జయవిశ్వేశ్వరి! విశ్వమాత! జయవిశ్వస్తుత్యపాదద్వయీ!
జయవిశ్వాఖిలజీవరక్షిణి! శివా! శర్వాణి! దాక్షాయణీ!
జయవిశ్వారిసమూహశిక్షిణి! సహస్రప్రధ్నసంకాశినీ!
జయదుర్మోహవిదారిణీ! జయతు శ్రీజ్ఞానాంబ! చౌడేశ్వరీ॥

శా॥ నీతేజప్రభవాదులౌ సుమనసుల్ నిత్యంబు నిన్నాత్మలో
నారాధించెదరంచు గొల్తు లలితాంబా! రాజరాజేశ్వరీ! 4
వారాహీ! భువనేశ్వరీ! భగవతీ! బ్రాహ్మీ! మహామాయి! కౌ
మారీ! మాధవి! శాంభవీ! మలహరీ! మాతంగి! చౌడేశ్వరీ॥

శా॥ వాణీపూజితపాదపద్మయుగళీ! వందారుసత్పండిత
శ్రేణీ! నేత్రజితైణి! విశ్వజననీ! చిద్రూపిణీ! యంబికా!
యేణాంకప్రతిమానవక్త్రి! శుకవాణీ! యబ్జపాణీ! లస
చ్ఛ్రోణీ! బంధురవేణి నాయెడఁగృపన్ జూపింపుచౌడేశ్వరీ॥

శా॥ శ్రీయంబా! పరమేశ్వరీ! నుతమతీ! చిచ్ఛక్తి! కామేశ్వరీ!
నాయాత్మన్నిలఁగొల్చినిన్నుఁ బరమానందంబుతోడన్ జగ
ద్ధేయంబై విలసిల్లు నీమహిమముల్గీర్తింపగానెంచి త
ప్పోయొప్పోరచియింతుఁ బద్యశతకంబుస్వాంఛ చౌడేశ్వరీ॥

శా॥ తప్పుల్ గల్గిననొప్పుగాఁగొనరు పెద్దల్ గల్గరే? యొప్పులన్
దప్పుల్ గాఁగణియించి యోర్వమిని వాదంబాడుదుష్టాళిచే
మెప్పుంజెందినఁజెందకున్న నదిభూమిన్గొప్పగా దేరికిన్
గొప్పానీపదపంకజాశ్రయము నాకుం జూడ చౌడేశ్వరీ॥

శా॥ నానాశాస్త్రపురాణకావ్యపఠనానైపుణ్యమా లేదు, సు
జ్ఞానప్రక్రియ లేదు, నీదగు పరాశక్తిస్వరూపం బెటుల్
నేనై వర్ణనసేయఁజాలుదిఁక నీనిర్వ్యాజకారుణ్యమిం
తైన న్నాపయిఁజూపకున్నను మదంబా! గౌరి! చౌడేశ్వరీ॥

శా॥ జ్ఞానాంబా! భవదాఖ్యలెన్నఁగ సహస్రంబో! యనంతంబొ! స
న్మౌనీంద్రుల్ నిగమంబులున్ నలువయున్నీడోద్భవశ్రేష్ఠుఁ
జో నొప్పన్వివరింపలేరనిన నేనాయింక వర్ణించుటల్? [దుర్
హీనుండన్, భవపాశబద్ధుడను, దేవీ! ప్రోవుచౌడేశ్వరీ॥

శా॥ మంత్రోపాసనయుక్తి భాగవతులాత్మన్ నిన్ను ధ్యానింత్రు
తంత్ర్యంబూని యనూనచారుకవితాతత్త్వంబు దీపింపనా [స్వా
మంత్రంబుల్ రచియింత్రు సత్కవులు కావ్యంబుల్ సదాగౌరి
తంత్రంబైనను నీకృపాబ్ధికొలకే తర్కింపచౌడేశ్వరీ॥ [యే

శా॥ గీర్వాణాంధ్రకవిత్వతత్త్వమను భక్తిం బద్యసూనంబులం
శర్వాణీ! నినుఁబూజసేయక ధనాసక్తిన్నవీంద్రుండు దో
ర్గర్వంబూనిచరించుమానవులకు న్గ్రంథంబులర్పించినన్
నిర్వాణక్రమమందజాల డెపుడున్ నిక్కంబు, చౌడేశ్వరీ॥

శా॥ "భావాతీతమునీమహాత్మ్య"మని దెల్ప న్బండితానీకముల్
దేవీ! నమ్మితినిన్ను భూరికరుణాదృష్టి న్బ్రసారించినన్
గావంజూచినజాలు జూడగ నశక్యంబౌ భవద్దర్శన
శ్రీవిజ్ఞానమహాగుణంబులెలమిన్ సిద్ధించు చౌడేశ్వరీ॥

మ॥ సరసాలంకృతభవ్యకావ్యరచనల్ సాగింపఁ, బేర్మిన్ సుధీ
వరులాహా! యనిసంతసింప,సుకవుల్ బాలింపసర్వార్థముల్
నెరసుల్ లెక్కనుదుష్కవిప్రతతికోలిన్నోళ్ళుమూయింపను
స్థిరకీర్తిన్వహియింపఁజూపి,కవితన్, దీవింపు చౌడేశ్వరీ॥

శా॥ ధారాళంబుగవచ్చుశబ్దముల కర్థస్ఫూర్తి శోభిల్లు దు
ర్వారంబై ప్రభవించువాక్యముల భావప్రజ్ఞ గల్గున్ రసా
సారంబై శ్రవణప్రమోదమయి విశ్వస్తుత్యమౌ భవ్యకా
వ్యారంభంబునుసిద్ధియున్ గలుగు నిన్నర్చింప చౌడేశ్వరీ॥

శా॥ కాళీబిడ్డయటంచు నెక్కురుదు మ్రొక్కంజూచి ప్రేమించిభ
క్తాళీముఖ్యునిఁగాఁదలంచి కవనప్రారంభుడై భవ్యకా
వ్యాళిన్జేయగ సత్సభాస్థలుల ధైర్యంబూనగా బీజవ
ర్ణాళిన్నాలుక పైలిఖించితివి, యంబా! గౌరి! చౌడేశ్వరీ॥

శా॥ ఆతండే కవిచంద్రుడంచు విబుధుండాతండె మాన్యుండటం
చాతండే రసికాగ్రగణ్యుడని నిత్యంబు న్బ్రశంసింపుచున్
జేతోమోదమెలర్పగొల్తురుగదా? శ్రీకాళిదాసున్ జనం
బాతండే కృతకృత్యుడెన్నగ మదంబా! గౌరి! చౌడేశ్వరీ॥

శా॥ ఆర్తత్రాణపరాయణీ! వినుతకార్యశ్రేణి! నారాయణీ!
ధూర్తప్రాణసమీరఘోరభుజగీ! దుర్వారమాయీ! భవ
త్కీర్తిత్వాతిశయప్రభావయుతవిక్రాంతిస్ఫురద్రూప స
త్కీర్తిజ్యోత్స్న దిగంతరాళముల వృద్ధింగాల్చె, చౌడేశ్వరీ॥

శా॥ సారాచారవిచారదూరమతులన్ సాధించుటల్, దీనులన్
గారుణ్యామృతపూరనీరనిధి సాకంజూచుటల్ దేవి! నీ
ధీరాగాదిగుణంబులే దెలుపు హృత్పీఠిన్నినున్నిల్పినే
నారాధించెద భక్తితత్పరత బాలా! గౌరి! చౌడేశ్వరీ॥

శా॥ పుట్టింపంగ విరించి, కచ్యుతునకున్ బోషింపగా, శూలికిన్
గిట్టింపంగ జగంబు, లాజ్ఞనిడి సాక్షీభూతవై ముక్తిజూ
పెట్టంజాలు నియంత్రివీవికమనోవీధి న్నిను న్నమ్మకే
డిట్టల్ గాగలవార లెవ్వరరయన్ దివ్యాంబ! చౌడేశ్వరీ॥

మ॥ విధిసారథ్యము, రథ్యముల్ నిగమముల్, బృథ్వీతలం బెన్నగా
రథ, మబ్జారియు భాస్కరుండు రథచక్రంబుల్, నిమంగంబు వా
ర్ధి, హేమాద్రిధనుస్సుతూపు హరిగా నిర్మించి, రుద్రుండు తా
రధికుండై త్రిపురంబు లేర్చుతరి నీప్రాపందె చౌడేశ్వరీ॥

శా॥ ద్రవ్యంబార్జనసేయ, గీతమును సుశ్రావ్యంబుగా బాడ, స
త్కావ్యంబుల్ రచియింప, శాస్త్రపతతిన్ దండింప, బాలింపగా
దివ్యజ్ఞానము బెంప, మానవులకున్ దేవీ! భవత్పాదభ
క్తివ్యక్తిత్వమె మూలమంత్రము గదా? కీర్తింప చౌడేశ్వ

శా॥ నానాదేశములన్ నదీనదములన్ నానాసముద్రంబులన్
నానాశైలములన్ వనంబులను నానాజీవులం దెల్లెడన్,
నానారూపములున్ బ్రవర్తనములున్ నానాస్వరంబుల్ గనం
గా నిర్మించె విధాత నీవిడిన ప్రజ్ఞన్ గాదె? చౌడేశ్వరీ॥

మ॥ ధనికిన్ శుష్కదరిద్రునిన్బహుళవిద్యావంతునిన్ మూఢునిన్
ఘనశాంతాత్ముని క్రూరకర్మకుని దానప్రజ్ఞునిన్ లోభినిన్
ఘనమున్ లేశము లేక సర్వసమతన్ గావంగ సద్బుద్ధినీ
యనుకంపాతిశయంబునన్ గొనియె దైత్యారాతిచౌడేశ్వరీ॥

మ॥ జననీ! నీదుకటాక్షవీక్షణమునన్ శౌర్యోన్నతిన్ మీరు రు
ద్రుసనందుర్థ్యము నన్ను శక్యమె? మహారోషానలజ్వాలకిం
ధనమాత్రంబుగ జేసి ప్రాణివితతిన్ నాశంబు గావింప నెం
దును శంకింపక డీకొను న్నగములన్ దూలించు చౌడేశ్వరీ॥

శా॥ సప్తాంభోధులు లేక నైగ్రహతతుల్ ప్రాస్తంబులై భూస్థలిన్
సుప్తింజెందిసమస్తభూతములు సక్షోణీధ్రముల్ క్రుంగి ని
ర్వ్యాప్తంబై ద్రుహిణాండభాండము లయంబైనన్ మహాన్ స్థా
ణుడై । ప్రాప్తించంగమిగిల్చితౌ జగమునిల్పంగోరిచౌడేశ్వరీ॥

శా॥ కల్పాంతమ్ములుగల్గినన్ గొలుతగల్గంబోదు నీశక్తిన్
గల్పింపందగుదెల్ల నీవు మఱియున్ గంజాసనున్ భోగిరా
ట్తల్పున్ శంభుని సృష్టిసేయమనుపన్ దండింప నీలోన సం
కల్పంబున్న నుజాలు నిట్లఖిలమున్ గాకున్న చౌడేశ్వరీ॥

శా॥ ఈవిశ్వంబఖిలంబునిల్పుటకు నీవేమేటిసంకల్పమున్
భావంబాదునఁగొంటివో దెలియ నెవ్వండో పెఱన్ నీమనో
భావంబున్ గసజాలమున్ హరిహరబ్రహ్మాదులున్ నమ్రులై
సేవం జేయుచు మ్రొక్కుచుందురనుచున్జింతింతు చౌడేశ్వరీ॥

శా॥ ఓంకారాంతరమందునన్ నిలిచి భూవ్యోమాదులున్నీ వయై
హ్రీంకారాత్మకమహాప్రభావమున నీవెంతేనిశాసించుటన్
పంకేజాసనుడున్ జనార్దనుడు కందర్పాదియున్ భక్తితో
గింకర్యాణులభంగనిన్ బొగడుచున్ గేల్మోడ్తురు చౌడేశ్వరీ॥

మ॥ లలితాంబా! భవదాత్మలోఁ గలుగులీలాదృక్కులీ సర్వముం
గలుగం జేసెదవంతలోన మడియంగాఁ జేతువీవంతలో
గలుగం జేసిదయ పేదపెన్నిధిగనుం గాకున్న శ్రీమంతుఁడుం
గలలోఁ గాంచినసౌఖ్యమట్లు సిరులం గానందు చౌడేశ్వరీ॥

శా॥ ఏజన్మంబున గష్టసౌఖ్యముల నేనేలీలఁగన్నాఁడనో
యీజన్మంబున కేమిగోచరము తల్లీ! ఘోరదారిద్ర్యబా
ధాజీమూతనికేతనస్థితమహాంధ్యంబైన సంసారమా
యీజన్మంబున నాకమర్చుటలు లేదే? కూర్మి చౌడేశ్వరీ॥

మ॥ మును నేనిన్ను భజింపకుంటినో, మఱేమో, యెట్టిపాపిష్టినో
కనజాలంగద నేటికైనమనుమార్గం; బిష్టకామ్యార్థముం
జననంబందినదాది కష్టములలోఁ జెందూఁగఁగానయ్యెనో
జననీ! యింతచలంబె? ప్రోవుమిక మోక్షంబిచ్చి చౌడేశ్వరీ॥

మ॥ ధనమీకున్న నుమానె మేలిదియె విద్యన్నార్చితావంత యిం
కనువిజ్ఞానమొకింతఁజూపు మదియుం గానంగ లేకున్నచోఁ
ఘనవిద్యాధికుడుం ధనాధికుడు నిక్కంబొప్ప వ్యర్థుండె గా
వున నాలించి దయామతిం మనుపలేవో తల్లి! చౌడేశ్వరీ॥

శా॥ పాయం లేని ధనాశచే హృదయచాపల్యంబు మీరం శిశు
ప్రాయంబందుననుండి నీమహిమముం వర్ణింపకీయౌవన
ప్రాయంబబ్బెడుదాక కాలమునుఁ బోవంబుచ్చి చింతింతు నా
హా! యంబా! కడతేర్చు భారమిక నీయందుండె చౌడేశ్వరీ॥

శా॥ కన్నుల్‌గాళ్ళనుకోక క్రూరమతినై గర్వించి పాపంబులె
న్నెన్నో జేసితినమ్మ! యవ్వితలపై నెక్కెం భరంబాయె నే
పున్నెంబెంచియెరుంగ నన్నిటికినిం బోషింపగాదిక్కు నీ
వున్నావంచు వచింపుచుంటి నిపుడో హా! తల్లి! చౌడేశ్వరీ॥

శా॥ ఆశాపాశములన్ దగుల్కొనిమహాయాసంబునన్పుణ్యముల్
లేశంబైననొనర్పకే మదవతీలీలానురక్తిన్ భవ
క్లేశంబుల్ మెడగట్టికొంటి నికరక్షింపంగదిక్కెవ్వరుగా
వా?శర్వాణి! మదంబ! మోక్షమిడలేవా! తల్లి!చౌడేశ్వరీ॥

శా॥ పాపంబుల్ బదివేలొనర్చియును "కాపాడంగదే శాంభవీ
మాపాపంబులబాపి"యం చభినుతింపం జూచి భక్తాళికిన్
బ్రాపై బ్రోచెదవంచునమ్మియిటు నిన్ బ్రార్థించుచున్నాడనా
పాపంబుల్ దొలగించిబ్రోవుము మదంబా!గౌరి! చౌడేశ్వరీ

శా॥ యోగ్యాయోగ్యవివేకరిక్తులుదురుద్యోగుల్ సుతుల్గల్గినన్
భాగ్యంబంచనితల్లి వారిదుడుకుల్బాటింపక ట్లాయురా
రోగైశ్వర్యజనాభివృద్ధిగొనఁ గోరున్ గాదె నాఘోరముల్
మృగ్యంబుల్బలె జూడకాత్మనను గూర్మిం జూడుచౌడేశ్వరీ॥

శా॥ సారాచారములేమిపుత్రకుడు దోషంబుల్సదా చేయుచో
వారింపంజనకుండుపాశములచే బంధించుఁ దన్మాత స
త్కారుణ్యంబునవిప్పు దుర్విషయబద్ధస్వాంతుడన్ గాన న
వారిత్రిన్ భవబంధమోచనము సేయన్ లేవె? చౌడేశ్వరీ॥

శా॥ బాలా!తల్లియుఁదండ్రియున్ గురువుదైవంబంచునిన్నెంచినీ
పాలన్ దోచినపుత్రుడన్ బతితుడన్ భక్తుండ నన్నేనిదీ
నాలాపంబులఁజేయుచుంటిగద నీవాలించి నన్నింతటన్
బాలింపన్ దయరాదె? నీకుజగదంబా! గౌరి! చౌడేశ్వరీ॥

శా॥ గౌరీ! దారసుతాదులౌనిగళవర్గంబుల్బడన్ గాళ్ళకున్
దారిద్ర్యంబనుగంతఁగట్టఁబడగన్ గందోయికిన్ ఘోరసం
సారాంభోనిధిమున్గి దారిగనకిచ్చన్ వేడుచుంటిన్ భవ
త్కారుణ్యంబనునావచే దరికి నెక్కం జేయు చౌడేశ్వరీ॥

శా॥ వాతశ్లేష్మరుజాప్రకోపమగుతాపంబెల్ల మాయున్, భయో
త్పాతంబుల్ నశియించు, దుష్టరిపుతంత్రంబుల్ వెసన్నీరగున్
భూతప్రేతపిశాచముల్ దొలగిపోవున్ నిన్నువండే "జగ
న్మాతా! మామవపార్వతీ!" యనిమదిన్ బ్రార్థింపచౌడేశ్వరీ॥

మ॥ ఇరవొందన్ జపియింపనిన్ను మదిలో నైకాహిక ద్వ్యాహిక
జ్వరవర్గంబులు త్ర్యాహికజ్వరములున్ జాతుర్థికంబుల్ విష
జ్వరతాపజ్వరవైష్ణవజ్వరము లీశానజ్వరాదుల్ భిష
గ్వరునిన్ గోరక యేహరించుగద? దుర్గా! గౌరి! చౌడేశ్వరీ॥

శా॥ ఏకాంతామణి నీకటాక్షమునకై యెంతేవ్రతోద్యోగమున్
సాకల్యంబుగఁ జేసిధారుణిజనుల్ సాక్ష్యయునంబొల్చునో
ఆకాంతామణియెల్లకాలమునుఁ బుణ్యస్త్రీత్వముంబొందుఁదా
సాకున్ బీడలనెందు ముందుగను మోక్షశ్రీసి చౌడేశ్వరీ॥

మ॥ పనులన్ బాటలు చాల జక్కబడఁగన్ బల్మారు నీపాదసే
వనచే జీవనమంచుమర్త్యవనితల్ ప్రార్థించికామ్యార్థముల్
గొనుచున్నారను టేమివింత? మునునీకున్ దాస్యమున్ జేసిపా
వనతన్ మించరెవాణియున్ గమలయున్ భావింపచౌడేశ్వరీ॥

మ॥ జననీభక్తిని ధారుణీజనులు పూజల్ సల్పగా మెచ్చియె
వ్వనికెట్లర్హమొ యట్టులేసిరులగూర్పన్ విద్యలన్ నేర్ప శ్రీ
వనితన్ భారతినిన్ బ్రబోధమిడి పంపంజూతువౌ నిదు శా
సనముల్ భవ్యములౌదలంపగ శివా! శర్వాణి! చౌడేశ్వరీ॥

మ॥ భ్రమరాంబా! జగదంబ! పార్వతి! యపర్ణా! యీశ్వరీ! యంచు
త్యమునీనామసహస్రమున్ జదివినియందాత్మలీనంబొన [మని
శ్చమహిన్ జంద్రమతీసతీతిలకమార్జించెన్ సతీవృత్తమున్
దమయంతీసతి యట్టులే గొలిచి మోదంబందె? చౌడేశ్వరీ॥

శా॥ వాపీకూపతటాకపుష్పవనదేవస్థానని క్షేపముల్
నీపేరన్ నెలకొల్ప రోగలుగమిన్ నేనిప్పుడీలేశమా
నాపాండిత్యధనంబుచేతఁ గృతిసంతానంబుఁగల్పింతుఁ బ్రా
పై పాలింపుమ నింపుమాకరుణఅంబా! గౌరీ! చౌడేశ్వరీ॥

శా॥ నీనామార్చనసేయు సేవకునిగా నీవెంచి భవ్యార్థ సం
తానంబుల్ సకలంబొసంగి కృతిసంతానంబు సేయింపుమెం
తో నవ్యంబుగ సత్వరంబున నొసర్తుల్ నీవటుల్ సేయకే
నూనంజాల నిజమ్ము నీహితమదేమో! దెల్పు చౌడేశ్వరీ॥

మ॥ వినుమాశాంభవి! భూమిమీదనిక గల్పింపంగనాకన్యమా
పనులుల్ బాటలు లేవునమ్ముముదంబా! కూర్మిరానిమ్మునీ
వనుమానింపగనేల? జాలమిఁక సేయ ంజూచినల్ వేరు జీ
వనముల్గా నను బ్రోవజూడుమిదె నిల్ బ్రార్థింతు చౌడేశ్వరీ॥

శా॥ శ్రీశైలంబునఁ గాళహస్తి శివకాంచీపట్టణంబందునల్
గాశీక్షేత్రమునందు నెందునను భక్తశ్రేణి దాక్షిణ్యవా
రాశిం దేల నిరంతరంబుఁ బరమార్థంబిచ్చుచున్ మీరి ది
గ్దేశాధీశులుఁగొల్వ వెల్గును భవత్తేజంబు? చౌడేశ్వరీ॥

మ॥ పరికింపన్ జలబిందువుల్ గొని యనల్పంబైనవారాశినిం
దరుగన్ జేయగజూచుపామరునిచందంబిద్ది—వాచామగో
చరమై లోకములేలు నీవిమలతేజంబేను వర్ణింప నం
తరమింతేనిఁదలంపకే గడగుటల్ తథ్యంబు, చౌడేశ్వరీ॥

శా॥ నీవాల్లభ్యముఁజూపుభక్తుడెవడా నిర్గర్వుడెందున్ భవ
త్సేవాసంగతినుండి కాయమువిసర్జింపందలంపూని దా
నైకైవల్యంబునుఁజెందు మీదటయశఃకాయంబిలన్ సుస్థిరం
బై వర్థిల్లగ జేయుగాదె? జగదంబా! గౌరి! చౌడేశ్వరీ॥

మ॥ ఇలజన్మంబులనెన్నియెత్తితినొ యిప్డీజన్మప్రాప్తించె, నా
మలకున్ సద్గురుబోధనంది; సుగుణస్తోమంబుగైజేసి; వి
స్తులవైరాగ్యపథంబునన్ జని పరంజ్యోతిస్స్వరూపంబునన్
వెలుగుంజూపెడి నిన్నుగాంచవలదా? వేయేల? చౌడేశ్వరీ॥

శా॥ విజ్ఞానాత్మకమైన తేజమును దేవీ! జూపుమొక్కింతనా
యజ్ఞానంబదిడిందు నిత్యసుఖినై యానందమున్ జెందుదున్
బ్రాజ్ఞత్వంబునహింసిమించెదికనిన్ జల్మారువర్ణింతు, నం
బా! జ్ఞానాంబ! కృపావలంబ! జగదంబా! గౌరి! చౌడేశ్వరీ॥

మ॥ తలపన్ నీవలనన్ దలిర్చుజగముల్ తథ్యంబుతథ్యంబు, న
న్నిలమాయావరణంబునం దురల నెంతేద్రోతువో జ్ఞానదృ
క్కలనామోదమొసంగి నిత్యముగమోక్షప్రాప్తి గల్పింతువో
దెలియన్నేరభవత్కటాక్షమెటులో దీనుండ, చౌడేశ్వరీ॥

శా॥ తల్లీ! యస్మదుపాస్యదేవతవు, నీదాసుండనేనౌట; నా
యుల్లంబుందిటు వేడెదన్ విను—భవోద్యోగంబు నాకీయనే
నొల్లన్ నీదుసహస్రనామమననోద్యోగంబిడన్ గల్మషం
బెల్లన్ బాయుచుఁజెందుదున్ జననరాహిత్యమ్ము, చౌడేశ్వరీ॥

మ॥ తొలుతన్ జన్మలనేకమెత్తకయె మర్త్యుండౌట కెవ్వానికిన్
గలదే లభ్యము? గల్గినన్ సుఖముఁగల్గన్ జేర్చునే? జీవకో
టులు జన్మించినదాది నిత్యమునుగోడున్ జెందుచే నైజమీ
యిలజన్మింపనిమార్గమున్ దెలుపుమా! యింతైనచౌడేశ్వరీ॥

మ॥ ఇకజన్మించుటలన్న నాహృదయమందేమేమొచింతింతు, దు
ర్వికలత్వమ్మునమాటలాడుదు, భయోద్రేకమ్మునన్మ్రొల్గుదున్
సకలాంగమ్ములచేష్టఁదక్కుదు, నవస్యంబీవెదికించుచుఁ బా
యక సేవింతు, ననున్ భవాబ్ధిఁబడద్రోయంబోకు చౌడేశ్వరీ.

మ॥ కరమర్థిన్ భజియించి భక్తుడపవర్గశ్రీని కాంక్షింపగా
గురురూపంబున నేగుదెంచి తనకున్ గోప్యార్థముల్ దెల్పియా
హరియైనన్ హరుడైన గాచునడ; నేనట్లే భవాంభోనిధిం
దరియింపన్ నిను వేడితిన్ బ్రణవమంత్రంబిమ్ము చౌడేశ్వరీ॥

శా॥ శిష్టాచారముఁబూని నిత్యమును నే సేవింతు, నానాస్వరూ
పేష్టప్రాజితశక్తివై దిరుగు నీవెల్లెని ప్రత్యక్షమై
యష్టైశ్వర్యసమృద్ధిరస్తనుచు, ధైర్యప్రాప్తిరస్తంచు ని
ర్దిష్టశ్లోకరమాభిరస్తనుచు నన్ దీవింపు చౌడేశ్వరీ॥ [చున్

శా॥ మోక్షాపేక్షకుడైన యోగి ప్రణవంబున్ ధ్యానముం జేయు
వీక్షించున్ గనులార విశ్వమయమై వెల్గొందు నీ తేజమే
సక్షీణాశుకవిత్వతత్వప్రణవధ్యానంబాగిన్ సేయుదున్
సాక్షాత్కారముఁజూపుమమ్మ జననీ! శర్వాణి! చౌడేశ్వరీ॥

మ॥ అరిషడ్వర్గములన్ జయించి యపవర్గాసక్తితో నిత్యముఁ
గురిగా నీచరణద్వయమ్ముపయి దృక్కున్నిల్పి మిన్నంటువిం
త రవంబొప్ప గురూపదిష్టమగు మంత్రధ్యానముఁ జేయుచుఁ
పరమానందమునొందు భక్తుడే కదా? భక్తుండు చౌడేశ్వరీ॥

మ॥ అకలంకంబగు భక్తియోగమున దివ్యజ్ఞానమార్జించి, ని
న్నొకమాటైననుఁ గన్నులారగల నుద్యుక్తుండు గాడేని పా
యక నీపాదసరోజపూజలను సేయంజూడలేడేని వా
డొకమర్త్యుండయి జన్మమందినను మర్త్యుండౌనె చౌడేశ్వరీ॥

మ॥ అవివేకుండగుగాక పాపుడగుగాకాత్మన్ విలోకింపుచుఁ
నవనీతంబును మీరి యొప్పెడి భవన్నామామృతం బానినఁ
భవరోగార్తుడుగాక నిత్యమగు కైవల్యంబు దానొందునం
టఁ? విచారింపగ నీమహాత్మ్యమిటులుంటం గొల్తు చౌడేశ్వరీ॥

శా॥ పారావారములెల్లబొల్లిన నభోభాగంబుపై గూలినన్
భూరిప్రావముఁ లేదుడీకొనిన తెంపుంజూపునేకాని ని
న్నారాధించెడునట్టిభక్తజను డావంతేని నొవ్వండహో
గౌరీ! శాంకరి! భవ్యవాక్యలహరీ! కౌమారి! చౌడేశ్వరీ॥

శా॥ బన్నంబుల్పదివేలుగూర్చినను సద్భావంబునన్ జ్ఞానసం
పన్నుంజేసిననీవెయంచొగి మనోవాఃకాయకర్మంబులన్
నిన్నే నమ్మిభజింపుచుండు నెపుడున్ నీకీర్తనల్ బాడుచుం
దు న్నీసేవలొనర్చుచుందును గృతార్థుంజేయు చౌడేశ్వరీ॥

శా॥ నీకారుణ్యముకింతగల్గినగదా? నీరేజమిత్రాబ్జులున్
లోకంబుల్వెలయింపఁజాలిరి పవళ్ళుం రేలు గల్పింపుచున్
బాకారిప్రముఖుల్మహామహిమతో బాలించుటల్ దిక్కులన్
నీకూర్మిన్ మనకున్న నెవ్వడయినన్ నిందుృండె చౌడేశ్వరీ॥

శా॥ నీకున్ బుత్రకుడౌ గజాస్యుడు మదిన్ నిన్వేడి నీకూరిమిం
జేకొంటన్ గద? విఘ్నరాజపదమార్గించెన్ వడిన్ గాయకా
నీకంబుల్ గవులున్ సుధీజనములున్ నిత్యంబుఁగొల్వన్ శుభా
నీకంబుల్ సమకూర్చిప్రోచెదు భవానీ! గౌరి! చౌడేశ్వరీ॥

మ॥ జగదంబా! భవదీయపుత్రుడగు నాషాణ్మాతురుం డాదితే
యగణంబుల్మదిసంతసంబుఁగొనఁజేయందైత్యులన్దుంపగా
దగిసేనానిపదంబుగైకొనుటయున్ దాగ్రాంచభూమిధ్రమున్
బగులంజేయుటలన్న నీదయదలిర్పంగాదె చౌడేశ్వరీ॥

మ॥ సుచరిత్రున్నిపుగాంచిసూత్రకరునిన్ జూపింపుమంచాసురల్
వచియింపంగని ఫాలనేత్రమును విప్పంజేసి భావింపగా
నచలజ్ఞానపరీతదృక్కునకు దృశ్యంబైన దేవాంగమౌ
ని చతుష్షష్టికళల్ ధరించిగొనియెన్ నీభక్తి చౌడేశ్వరీ॥

శా॥ ఆవైకుంఠుడొసంగదంతువుల దేవాంగుండు గొంపోవగా
క్రోవన్నిల్చిరి రాత్రు లేచఁగనితాఁదోడ్తో నినున్నమ్మి "యో
దేవీ! నాస్తిశరణ్యమన్యమ"ని ప్రార్థింపఁగఁ బ్రత్యక్షమై
యావంతేనిచలింపకం చభయమీయర్ లేదె? చౌడేశ్వరీ॥

శా॥ వీరావేశముఁదాల్చి నిల్చి విలయావిఖ్యాత మేఘాకృతిన్
నిరంధ్రంబున భూమినంతరమునన్ నిండారగాఁదోచి యా
క్రూరుల్ శుంభనిశుంభముఖ్యులగు రక్షోవీరులన్ శౌర్యమే
పారన్ దాకి రణంబునన్ మునిమితంబా! గౌరి! చౌడేశ్వరీ॥

శా॥ దైత్యానీకము బారినుండి యెటులో దప్పింపగా దేవలుం
డత్యానందమునొంది డెందమున నిన్నర్చించె నీవంతటన్
"నిత్యైశ్వర్యముభక్తియోగవిధులున్ నిండారదోడౌదు వే
నత్యాంతంబ"ని కూర్మిమీర వరమీయం లేదె? చౌడేశ్వరీ॥

శా॥ ఆదేవాంగమునీంద్రు డందఱికి నర్హంబౌ ప్పయజ్ఞోపవీ
తాదుల్ వస్త్రములిచ్చి సర్వముని దేవాంగాళి గాపాడగా
దా దేవాంగుడనంగ మెప్పి గురుసూత్రం బన్యునిం జేరగా
రాదంచు న్నిజవంశజాతులకుఁ గూర్పన్ లేదె చౌడేశ్వరీ॥

మ॥ జనసేవ్యంబయి కాశియందొకడు శ్రీశైలంబునందొక్క డిం
కను వేరొక్కడు హేమకూటమున నొక్కండల్ల శోణాద్రియం
దనురామేశ్వరమందొకండిటుల నైదుం గ్రాల గాయత్రినిన్
వినుతింపుండని దేవలుండు మఠముల్ నిర్మించె చౌడేశ్వరీ॥

శా॥ ఆగాయత్రిమఠమ్ములై విటికి నధ్యక్షుల్ మహాశాంతులై
వాగీశప్రతిమానులై సుగుణులై వర్తింపఁగా నిల్పి ధ
ర్మాగారంబును వృద్ధిసేయ గురుసూత్రాధిక్యముం గూర్చి భూ
భాగంబంతయుఁ ద్రిమ్మరన్ బనిచె దేవాంగుండు చౌడేశ్వరీ॥

మ॥ ఇలదేవాంగజనుల్ స్వధర్మరతులై యింపారుచుండంగ నీ
కలికాలంబొకదట్టులబ్బుటయు భూకాంతు ల్మహాక్రోధులై
యలయింపందలకొంటయున్సరమతాధ్యక్షుల్ ప్రబోధించుటల్
గలుగన్ ముష్కులశించెధర్మపథముల్ కౌమారి! చౌడేశ్వరీ॥

మ॥ మహిమీదన్ ఖిలమైనదేవలుని ధర్మంబుల్ స్వశక్తిన్ మహా
మహులై వే బునరుద్ధరించిధృతిఁ బెంపంగా కులాచార్యులన్
బహుళామ్నాయపురాణవేదములను దేవబ్రాహ్మణాచార ని
ర్వహణస్వాంతులమాకొసంగితివి,యంబా!గౌరి!చౌడేశ్వరీ

మ॥ తొలుతన్ నివలముద్దుసంగముని చంద్రుదున్ భూమికిన్ బంప ని
శ్చలుడై తాఫణిగాడునామముఖ శిష్యశ్రేణికిన్ భవ్యబో
ధలొనర్చెన్ బసవేశ్వరాదులను వాదప్రౌఢిగెల్చెన్ స్వధ
ర్మలతాబద్ధులఁ జేసినెల్లరను, సామాన్యంబె! చౌడేశ్వరీ॥

శా॥ ధాత్రీరాజనిభాస్యభూషణమునా దళ్కొత్తుహంపీమహా
క్షేత్రంబందు మఠంబొకండు కడువాసిన్గట్టగాఁ జేసి గా
యత్రీపీఠమునిల్పి యందులకునై యధ్యక్షుజూపెన్ సుచా
రిత్రుం డాతడు ముద్దుసంగముని కీర్తింజెంద చౌడేశ్వరీ॥

శా॥ నాటంగోలె తదద్రికూటమున జ్ఞానజ్యోతి వెల్గొంద భ
క్త్యాటోపంబున దేశికేంద్రులు దదధ్యక్షుండుశాసింప వా
గ్జ్యాటంకారము మ్రోగజేయుచుదురాచారోగ్రఘోణిన్ నిరా
ఘాటప్రక్రియఁగూల్చు శాస్త్రశరవర్గంబూని, చౌడేశ్వరీ॥

మ॥ కరులుష్ట్రంబులుబల్లకీల్ బహుళశంఖాణంబులున్ వాద్యముల్
బిరుదుల్ గాలగవైరిహృద్భయదమై భేరీధ్వనుల్ మ్రోయగన్
గురుపీఠంబులనెక్కి పెంపెసగ గోష్ఠుల్ శిష్యసంచార త
త్పరులై వెల్గినవారినామముల నేవర్ణింతు చౌడేశ్వరీ॥

శా॥ బాల్యంబందసమస్తశాస్త్రములనభ్యాసంబుగావించి చా
53 పల్యంబూనక మంత్రసిద్ధిగొని దర్పంబేర్పడన్ ధర్మకౌ
శల్యంబద్ధర!యుంచుబండితులుమెచ్చన్ బోధలన్ జేసి, కై
వల్యంబందిన సాంబలింగగురువిన్ వర్ణింతు చౌడేశ్వరీ॥

శా॥ ధర్మజ్ఞుండగుసాంబలింగగురుసోదర్యుండమేయుండు స
త్కర్మప్రాభవధుర్యు డగ్రజునివెన్కన్ గొన్నినాళ్లాఢ్యుడై
నైర్మల్యంబుగబోధఁజేసె మునునానాధర్మముల్ శిష్యహృ
చ్ఛర్మోదారుఁడుమాధవాఖ్యుఁడుకులాచార్యుండుచౌడేశ్వరీ॥

మ॥ అతిశాంతుండగుమాధవాఖ్యతనయుండాసాంబలింగాఖ్యుడా
ధృతశాస్త్రాగమకల్పకుండవనిపైదేవాంగధర్మంబు ని[మన్
ల్పితగన్ వృద్ధిదసర్వశిష్యతతికిన్ వేదార్థముల్ దెల్పితా
కృతకృత్యుండయిమించెనీచరణభక్తింగోరి చౌడేశ్వరీ॥

శా॥ తల్లీ! దేవలధర్మసంచయము బోధం జేయుచున్ శిష్యహృ
త్ఫుల్లాంభోజమరందపానవివశాత్ముండాంధ్రదేశంబునం
దెల్లందొల్లిటిదుర్మతాధికతమాయించెన్ ఘనుండాతడే
నల్లాచార్యుడు వందనీయుడు చిదానందుండు చౌడేశ్వరీ॥

శా॥ వాచాపన్నగనాయకోపముడు శుంభత్తేజుడానట్టి ర
ల్లాచార్యప్రియసూనుడంచితుడునాగాచార్యుడున్ మంత్రవి
ద్యాచాతుర్యధురీణుడై విమతకాంతారోగ్రదావానలుం
డై చంచత్కృపనేలె వర్ధిలగ శిష్యశ్రేణి చౌడేశ్వరీ॥

శా॥ వాగర్థంబును శివనార్థములఁగూర్పం ద లని
యోగానందకలాపు రుద్రమునివర్యున్ సోమలింగార్యునిన్
వాగీశుండన శ్రీశుడంచన నుమాప్రాణేశ్వరుండంచనన్
నాగాచార్యతనూజులన్ నిలిపితె న్నవారి చౌడేశ్వ

మ॥ అధికాప్తుల్ పశుపత్యుపాసకులు నాగాచార్యదత్తాధికా
రధనుల్ బూజ్యులునై చరించిరి,కుమారస్వామియున్ ధర్మకా
ర్యధురీణుండుమహానుభావుడలఘుండానాగలింగార్యుడున్
బృధులానందపరీతచిత్తులగుచున్ బెంపొంది చౌడేశ్వరీ॥

మ॥ స్వకులాభ్యున్నతికై స్వధర్మము సదాచారమ్ము సద్విద్య
యున్
బ్రకటామోదముతో గ్రహింపుడిదిభావ్యంబంచు, మేలంచు, దే
శికులెంతో వివరింపగా"దగదహో!శీలంబుమాకం"చుగొం
కకహాస్యంబొనరింత్రుకొందరిల మూర్ఖంబేల? చౌడేశ్వరీ॥

మ॥ సముదారక్రియఁగొందరిన్ గని కులాచార్యుల్ ప్రబోధించి
స్వమతాచారముఁబూననెల్లరిటులేశంబైన నాలింపరన్నన్
న్యమతాధీనతఁజిక్కియుంట నికనైనన్ వారికెట్లైని దు
ర్భ్రమలన్ బాపిసఁజాలు దేవలునిధర్మంబబ్బు చౌడేశ్వరీ॥

మ॥ కడుమూర్ఖుండగుపుత్రకుండితరసాంగత్యంబునన్ జేసి, ధీ
సడలన్ దల్లినిఁదండ్రినిన్ నిజకులాచారమ్ములందిట్టు దుం
డుడుకున్ దల్లిసహించిబుద్ధిగఱపున్ దోడ్తోసదాచారమే
ర్పడని వట్టులెవారిబుద్ధుల మరల్పంరాదె? చౌడేశ్వరీ॥

మ॥ బలుఁడన్నాకికసాటిలేరనుచు గర్వంబూనునొక్కండు ధీ
బలుడన్ నన్నెకరడ్డువారె?యనుచున్వాదాడునొక్కండు స
త్కులుడన్ నేనధసాధికుండనని పెక్కుల్ గూయు నొక్కొక్కడీ
ఖలసంతానముఁగూల్తువీవు విషముల్ గ్రక్కించి చౌడేశ్వరీ॥

మ॥పరమాత్మున్నమలుం బునిత్యుడగుదేవాంగుండు నిన్నాత్మలో
గురుభక్తిన్వినుతింపఁగా సతముఁగోర్కుల్నింపెడితద్వంశజుల్
ధరదేవాంగమహాజనుల్ విజయులై దైవార నేఁటట గొ
ల్తురుసేవింతురుమ్రొక్కుచుండుదురుభక్తుల్ గానచౌడేశ్వరీ॥

శా॥ దేవీ! తానకభక్తులై వెలయు నీదేవాంగవంశోద్భవుల్
భావంబం దునవమ్మి యల్లులను సేవం జేయుటాశ్చర్యమా
నీవిశ్వంబున నీనిదర్శనముగా నేదేవి ప్రత్యక్షమై
బ్రోవంజూచెదు భక్తియోగమునకా మోదించి? చౌడేశ్వరీ॥

శా॥ దీక్షఁ దేవలవంశసంభవులు జ్యోతిన్నిల్పియాత్మీయవక్షస్సుఁ నిశితాసిధారలను చీల్పంజూచి వేడ్కఁ దదీ
యాక్షీణక్షతజప్రపూరఫలలాహారమ్ముఁగావించి ప్ర
త్యక్షంబై భుజపీఠిపైనిలుతువంబా! గాద! చౌడేశ్వరీ॥

శా॥ రాగద్వేషములఁ దగుల్కొనక వైరాగ్యప్రభఁ శక్తుడై
యోగీంద్రుండొనరించుయోగమునకాయుర్వృద్ధిచేకూరునా
యోగం బేటికటంచు నెంచికవితా యోగంబునఁ జూతు నీఁ
యోగంబుఁ యశముఁ జిరాయువిడిధన్యుం జేయుచౌడేశ్వరీ॥

మ॥ వరమంజీరఝుళంఝుళారవమిళ త్కోటీరసల్లేపనా
విరళోద్ధూతసమీరగంధలహరీ విశ్రాణనాస్థానముల్
దురహంకారవిదారణంబులు లసద్భావాన్వితంబుల్భవ
చ్చరణాబ్జంబులటంచునమ్మితిని మోక్షంబిమ్ము చౌడేశ్వరీ॥

మ॥ సురయక్షోరగసిద్ధసాధ్యగరుడస్తోమంబులుఁ నిర్జరే
శ్వరవైశ్వానరధర్మరాజముఖదిక్పాలాష్టకంబుఁ నిరం
తరముఁ సేవలొనర్ప నిష్టఫలసంతానంబుగూర్చెఁ భవ
చ్చరణాబ్జంబులటంచునమ్మితిని మోక్షంబిమ్ము చౌడేశ్వరీ॥

మ॥ భవపాశంబదినన్నుఁజుట్టె సడలింప న్నీకథల్వింటు, నీ
స్తవముం జేయుదు, నీపదాబ్జములనిచ్చల్గొల్తునర్చింతు, నీ
కు వడిఁ వందనమాచరించెదను నీకుఁ దాస్యమున్సఖ్యముఁ
హావణిల్లం దగఁజేయుదాత్మయును నీకర్పింతు చౌడేశ్వరీ॥

మ॥ తెలియఁజాలరుగాక పామరులు నీ తేజంబొకింతేని నీ
వలనంగాదె సమస్తలోకములు శోభావంతమై యున్న శి
ష్టులఁ బోషింపగ నొండు దుష్టజనులన్ శోషింపగా నొండు ని
ర్మలరూపంబును రౌద్రరూపమును దాల్పంలేదె చౌడేశ్వరీ॥

శా॥ రుద్రాణీ! మఖమాచరించుతరి క్రూరుండైన దక్షుండు శ్రీ
కద్రూజాంగదునిన్ నినున్ బిలువకే గర్వించివాదాడుటన్
రౌద్రంబూనియునీవురుద్రునిమదిన్ రౌద్రంబుముద్రింప న
క్షుద్రాత్ముండగు వీరభద్రుఁగొని దక్షున్ గొట్టె చౌడేశ్వరీ॥

మ॥ జననీ! నిన్నిలువేల్పుగాతలచుచున్ సద్భక్తులై యెప్పుడెం
దును నీపాదసరోజముల్ గొలువరే తొల్లింటిదేవాంగుల
ట్లనయంబున్ స్వమతాభిమానముననిన్నర్చించుచున్నాఁడనన్
మనుపన్ జూడుమ నీస్వరూపమికనైనన్ జూపి చౌడేశ్వరీ॥

మ॥ మునుదేవాంగజనాళికెల్లయపుడు న్మ్రాఁగొంగుబంగారమం
చనఁగానొప్పి విపద్దశల్ దొలగద్రోయంజాలినావంచు నే
వినియుంటన్భజియించువాడనుమది న్వేమారుప్రార్థింతునన్
మనుపన్ జూడుమ నీస్వరూపమికనైనన్ జూపి చౌడేశ్వరీ॥

మ॥ పసితప్రక్రియనిన్నుమానులునుతింపన్ సచ్చిదానందమున్
గొనినారంచువచించుధీవరుల సూక్తుల్ నమ్మి యెల్లప్పుడున్
మనమందుంచిభవత్పదాబ్జముల సేమంబొప్పధ్యానింతునన్
మనుపన్ జూడుమ నీస్వరూపమికనైనన్ జూపి చౌడేశ్వరీ॥

మ॥ ఘనమో!స్వల్పమొ!యెట్టిదో!కనులన్ గానంగలేనైతి నే
వినియున్నాఁడ నమేయమంచుమదికిన్ విభ్రాంతిగల్పించె హా
జననం బందినదానికిన్ ఫలము లేశంబైన లేదాయె నన్
మనుపన్ జూడుమ నీస్వరూపమికనైనన్ జూపి చౌడేశ్వరీ॥

మ॥ వినునా ప్రార్థనమింతదె ల్పెదను దేవీ! యుల్లపేక్షింపగా
జనునే? నన్ను బరీక్షసేయఁగునే? చాలింపుమా! నింపుమా
యనుకంపాతిశయంబు భక్తిమెయి నిత్యంబే నువర్ణింతు నన్
మనుపన్ జూడుము నీస్వరూపమిక నైనన్ జూపి చౌడేశ్వరీ॥

శా॥ అంబా! మంగళమాదిశక్తి! జగదంబా! భక్తచిత్తాబ్జలో
లంబా! మంగళమిందిరావినుతశీలా! బాల! కౌమారి! దు
ర్గాంబా! మంగళమీశురాణి! భ్రమరాంబా! దేవి! జ్ఞానప్రసూ
నాంబా! మంగళమీశ్వరీ! యధరబింబా! గౌరి! చౌడేశ్వరీ॥

సీ॥ జగతిని దేవాంగ జనముల హృదయాం
బుజంబుల కామోదజనకమగుచు
రంగుగా శ్రీరామలింగ చౌడేశ్వరు
లను లోకపితరుల మననమగుచు
ప్రకటిత భక్తివైరాగ్యసుజ్ఞాన సం
పల్లతావిసరాలవాలమగుచు
గురుతరతత్వానుకూల ప్రగాఢక
ల్పితగుప్తపురుషార్థపేటియగుచు

గీ॥ గ్రాలు చౌడేశ్వరీశతకంబు ; దీని
నాసుధాకరతారార్కమగుచు ధరణి
యందు వెలయ కట్టా అచ్చయాభిధాను
డింపు దలిర్పత్తగా రచియించె నిపుడు॥

శ్రీ రామలింగ చౌడాంబికార్పణమస్తు.

ఇది శ్రీ కట్టా అచ్చయ్య కవికృత
చౌ డే శ్వ రీ శ త క ము
సం పూ ర్ణ ము.

[illegible]

SL no 648

13609